సంపద వనాలపై పట్టింపేది..?

- సాగర్ ఎడమకాల్వ కట్టలపై నాటిన మొక్కలు
- నీటి సౌకర్యం లేక ఎండుతున్న వనాలు
- పర్యవేక్షించని ప్రత్యేకాధికారులు

నడిగూడెం : వాతావరణం కాలుష్యాన్ని తగ్గించేందుకు, అటవీ జంతువులు, పక్షుల ఆహారం కోసం, పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రభుత్వం కాల్వ కట్టలపై ఖాళీగా ఉన్న స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ కార్యక్రమానికి రూ.లక్షలు ఖర్చు చేసి మొక్కలు నాటారు. కాని వాటిని సంరక్షించడంలో సంబంధిత అధికారులు విఫలం కావడంతో వందల సంఖ్యల్లో మొక్కలు ఎండిపోతున్నాయి. ఇది నడిగూడెం మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమకాల్వ కట్టలపై ఆరు నెలల కిందట తెలంగాణ దశాబ్ది సంపద వనాల పరిస్థితి.

8415మొక్కలు నాటిన అధికారులు..

మండల కేంద్రంతో పాటు మండలంలోని నారాయణపురం, సిరిపురం గ్రామాల పరిధిలో ఉన్న సాగర్ ఎడమకాల్వ కట్టపై మొత్తం తొమ్మిది బ్లాకులుగా విభజించారు. నడిగూడెం వద్ద మూడు బ్లాకులు ఏర్పాటు చేసి ఒకటో బ్లాకులో 1150, 2వ బ్లాకులో 1150, 3వ బ్లాకులో 630, నారాయణపురం వద్ద 4వ బ్లాకులో 915, 5వ బ్లాకులో 860, సిరిపురం వద్ద 6వ బ్లాకులో 1250, 7వ బ్లాకులో 550, 8వ బ్లాకులో 960, 9వ బ్లాకులో 950 మొత్తం 8415 మొక్కలను ఆరు నెలల కిందట నాటారు. వాటిలో చింత, కానుగ, గునుమేరు, నమిలనారి, నేరేడు, ఇంకా పలు రకాల మొక్కలు ఉన్నాయి. ఈ మొక్కలు నాటేందుకు ముందుగానే సంబంధిత అధికారులు బ్లాకుల చుట్టూ రక్షణగా రూ.లక్షల వ్యయంతో మొక్కలను పశువుల నుంచి కాపాడేందుకు పెన్సింగ్, ప్రత్యేకమైన గేట్లు ఏర్పాటు చేశారు. కానీ మొక్కల సంరక్షణ కోసం నీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో వందల సంఖ్యలో మొక్కలు ఎండిపోతున్నాయి.



సిరిపురం సంపద వనంలో ఎండిపోయిన మొక్కలు

మొక్కలకు కల్పించని నీటివసతి..

నడిగూడెం, నారాయణపురం, సిరిపురం గ్రామాల వద్ద దశాబ్ది సంపద వనం పేరిట నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. ప్రధానంగా మొక్కలు నాటినప్పుడు నేలలో కొంత తేమ ఉంది. తర్వాత సాగర్ ఎడమకాల్వలో నీరు లేకపోవడం, గ్రామాల్లోని గ్రామపంచాయతీలకు చెందిన నీటి ట్యాంకర్లు గ్రామాల్లోనే ప్రజలకు నీరందిస్తుండడంతో సంబంధిత అధికారులు మొక్కలకు నీరందించలేకపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఎండిన మొక్కలను తొలగించి, వాటి స్థానాల్లో నూతన మొక్కలు నాటి, పాత మొక్కలకు నీరందించి సంపద వనాలను రక్షించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొత్తగా మొక్కలు నాటిస్తాం

సాగర్ కాల్వకు నీరు రాకపోవడంతో పాటు, గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్లు ఖాళీగా లేకపోవడంతో మొక్కలకు నీరందించలేకపోయాము. అలాగే సిబ్బంది కొరత ఉంది. ఎండిపోయిన మొక్కలను తొలగించి కొత్త మొక్కలను నాటించేందుకు చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ఏపీఓ, నడిగూడెం

మోదీ పాలనలో అన్ని వర్గాలకు మేలు

- మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

కోదాడరూరల్ : 10ఏళ్ల మోదీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరిగిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రాంచందర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై శాసనమండలిలో గళమెత్తే గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకుందామన్నారు. గెలిచిన వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలో వచ్చిన కాంగ్రెస్ నేటి వరకు మెజార్టీ హామీలు అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీ బలపడుతుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో అభద్రత భావంతో హైదరాబాద్‌ని యూటీ చేస్తారని ప్రజల్లో విషం చిమ్ముతున్నారని అన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి కొంత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో వస్తారని అంటుంటే ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం కూలిపోతుందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులు 10మందికి పైగా, దేశంలో 400పైగా స్థానాల్లో గెలువబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులందరూ ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, కోదాడ ఎన్నికల ఇన్‌చార్జ్ విద్యాసాగర్, కనగాల నారాయణ, అక్కిరాజు యశ్వంత్, నూనె సులోచన, బండారు కవితారెడ్డి, ఓరుగంటి కిట్టు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

పారిశుద్ధ్య పనుల పరిశీలన

చిలుకూరు : మండల కేంద్రంలోని ఆయా వీధుల్లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఎంపీడీఓ గిరిబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఎక్కడా పారిశుద్ధ్య సమస్య ఉండవద్దన్నారు. డ్రెయినేజీలు శుభ్రం చేయించాలన్నారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

హుజూర్‌నగర్ : నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం పట్టణంలో వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యావంతుడు రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మోతె : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. శనివారం మండలంలోని రాఘవాపురంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, శ్రీను, నాగరాజు, విక్రమ్ పాల్గొన్నారు.

రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

మునగాల : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ ఎన్నికల సమన్వయకర్త కటికం సత్తయ్యగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చట్టసభల్లో సంస్కారవంతమైన వ్యక్తులు, మేధావులు, ఉన్నత విద్యనభ్యసించిన వ్యక్తులను పంపి చట్టసభల గౌరవ మర్యాదలను కాపాడాల్సిన బాధ్యత పౌరసమాజం మీద ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సుంకర అజయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, ఎల్పీ రామయ్య, నాగిరెడ్డి, దొంగరి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శ్రీను, వసంత్‌కుమార్, వెంకన్న పాల్గొన్నారు.



మునగాల : ప్రచారంలో పాల్గొన్న సత్తయ్యగౌడ్

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

కోదాడరూరల్ : మండల పరిధిలోని దోరకుంట, నల్లబండగూడెం, చిమిర్యాల గ్రామాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి పాల్గొని మాట్లాడారు. అమలుకానీ హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఉన్నత విద్యావంతుడైన రాకేష్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గడిపుడి శ్రీకాంత్, గంటా శ్రీనివాసరావు, ముత్తవరపు రమేష్, వీరబాబు, కోటేశ్వరరావు, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్ తదితరులు ఉన్నారు.



మోతె : ప్రచారంలో పాల్గొన్న నాయకులు



కోదాడరూరల్ : చిమిర్యాలలో..

మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

మునగాల : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పలువురు అఖిలపక్షం నాయకులు కోరారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెంలో పార్టీ మండల నాయకుడు ఓరుగంటి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో పోటీలో ఉన్న తీన్మార్ మల్లన్న గెలుపుకు నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు కృషిచేయాలన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు బుర్రి శ్రీరాములు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, సీపీఐ నాయకులు చిల్లంచర్ల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎనుగుల నాగేశ్వరరావు, సామాజిక ఉద్యమకారుడు డా.నరాల రుక్మారావు, సేకు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బరాఖత్‌గూడెంలో ప్రచారం..

ఈనెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శనివారం మండలంలోని బరాఖత్‌గూడెంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కాలే సామియేలు, నాయకులు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, పాషా, ఇనుగుర్తి వీరాచారి, మొలుగూరి వెంకన్న, బోళ్ల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్, సీపీఎం నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

మోతె : కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే దేశం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో హుస్సేన్‌బాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమ్మరబోయిన లింగయ్య, ఆంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మునగాల : సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

చిలుకూరు : ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్, సీపీఐ నాయకులు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్‌చార్జ్ గోవర్ధన్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు సాముల శివారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కరీమ్, భీముడు, నాగరాజు, తులసీరామ్, తదితరులున్నారు.

మఠంపల్లి : పట్టభద్రులంతా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాండునాయక్, మండల కార్యదర్శి బాలునాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, రస్‌మియా, రాము, కోటయ్య, తదితరులున్నారు.

మేళ్లచెరువు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఎం నాయకులు శనివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సీపీఎం మండల కార్యదర్శి సైదులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



చిలుకూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపిచాలని కోరుతూ మండలంలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యపై పోరాడుతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, నాగయ్య, నగేష్, నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, ధనుంజయనాయుడు, శంకరాచారి, సురేష్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, శ్రీనివాస్, పాండునాయక్, చింతమళ్ల సైదులు, సుఖేందర్‌గౌడ్, కోటేశ్వర్‌రావు, రామ్మూర్తి, ప్రతాప్, రాజాక్, గణేష్, కార్తీక్, వెంకన్న, బాబు తదితరులున్నారు.

గరిడేపల్లి : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆశారమేష్ కోరారు. శనివారం మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కటకం రామకృష్ణ, బత్తిని రాంబాబు, సోమగాని వెంకన్న, నేలపట్ల వెంకటేశ్వర్లు, కోమట్రాజు సైదులు, కుర్రి శివ, నక్క వెంకన్న, రాజీవ్, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.



నేరేడుచర్లలో ప్రచారం చేస్తున్న నాయకులు



మేళ్లచెరువులో సీపీఎం నాయకుల ప్రచారం

నక్సల్బరీ పోరాటానికి మరణం లేదు

గరిడేపల్లి : 57సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన నక్సల్బరీ పోరాటానికి మరణం లేదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నక్సల్బరీ 57వ వార్షికోత్సవాల సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ ప్రాంతంలో నక్సల్బర్ అనే ఒక ఊరి పేరు ఒక ఉద్యమం పేరుగా రూపుదిద్దుకోవడం అరుదైన విషయమన్నారు. కమ్యూనిస్టు పార్టీలో నయా రివిజన్ విప్లవకారులు నక్సల్బరీ ఊపందుకుందని అక్కడి నుంచి గోదావరి లోయ శ్రీకాకుళం గిరిజన ప్రజలకు అండగా నిలబడిందన్నారు. కార్యక్రమంలో మేకల కనకరావు, నవీన్, శ్రీను, నాగేశ్వరరావు, మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య, మంగమ్మ, దాసు, లచ్చయ్య, కుమరయ్య, పర్వతాలు, లక్ష్మయ్య, ముత్తయ్య, వెంకటి, రామస్వామి, కార్తీక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



నడిగూడెం : డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ రాజగోపాలరావు

కోదాడరూరల్ : వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు కావాల్సిన విత్తనాలను నకిలీవిగా విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని పట్టణ సీఐ రాము హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో విత్తన డీలర్లు, షాపుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలు తీసుకున్న రైతులకు విధిగా రశీదును అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ పాలెం రజిని, ఎస్‌ఐలు రంజిత్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, విత్తన కంపెనీల డీలర్లు, షాపుల యజమానులు తదితరులు ఉన్నారు.

నడిగూడెం : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కోదాడ ఇన్‌చార్జ్ ఏడీఏ ఎం.రాజగోపాలరావు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో డీలర్లకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు విత్తనాలు విక్రయించిన వెంటనే రశీదు ఇవ్వాలన్నారు. కొత్తగా రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో స్థానిక ఎస్‌ఐ అజయ్‌కుమార్, డీలర్లు పాల్గొన్నారు.

యూనిఫామ్ కుట్టు పనుల పరిశీలన

మఠంపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం 2024–25విద్యాసంవత్సరానికి గాను స్థానిక స్త్రీశక్తి భవనంలో యూనిఫామ్ కుట్టు పనులను శనివారం ఎంపీడీఓ జానకిరాములు, ఎంఈఓ చత్రునాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఉన్న ఒక్కో విద్యార్థికి రెండు జతల చొప్పున మొత్తం 2566యూనిఫామ్‌లు అందజేయాల్సిందన్నారు. కాగా ఇప్పటికే తొలి విడతగా పూర్తి చేసిన 300యూనిఫామ్‌లను ఏపీఎం సౌజన్య మండల అధికారులకు అందజేశారు. వారి వెంట మండల నోడల్ అధికారి రామిశెట్టి వేణుగోపాల్, ఎస్‌హెచ్‌జీ సంఘం లీడర్ శాంత, సీసీలు నరసయ్య, విజయ్, సంఘం సభ్యులు ఆకాంక్ష, లలిత, పుష్ప, రమాదేవి, బాలు తదితరులున్నారు.



పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ

నియోజకవర్గంలో 18పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

హుజూర్‌నగర్ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 13,160మంది పట్టభద్రులు ఉండగా అందులో పురుషులు 8,975 మంది మహిళలు 4,185 ఉన్నట్లు తెలిపారు. వారి కోసం హుజూర్‌నగర్ పట్టణంలో 7పోలింగ్ కేంద్రాలు, నేరేడుచర్ల, గరిడేపల్లిలో 3, మఠంపల్లిలో 2, మేళచెరువు, చింతలపాలెం, పాలకవీడులలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఆలయ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

కోదాడరూరల్ : మండలంలోని ఎర్రవరం దూళ్లగుట్ట బాల ఉగ్రలక్ష్మీనరసింహస్వామి కల్యాణం సందర్భంగా పట్టువస్త్రాల సమర్పణ విషయంలో ఫోన్ సంభాషణలో కులం పేరుతో దూషించిన ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథంపై చర్యలు తీసుకోవాలని సూరేపల్లి హుస్సేన్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుడు లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం ఒప్పందం ప్రకారం పండు స్వామి ఇంటి నుంచి పట్టువస్త్రాలు రావాల్సి ఉన్నా చైర్మన్ తమను దగ్గరకు రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వినతిలో పేర్కొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కూడా వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, బెజవాడ శ్రావణ్, చడపంగు ఉదయ్‌భాస్కర్ తదితరులు ఉన్నారు.



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

నేరేడుచర్ల : పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐసీడీఎస్ పీడీ వెంకటరమణ తెలిపారు. శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆయన ఎంపీడీఓ సుందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 2290 పట్టభద్రుల ఓటర్లుగాను మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి వెంట మండల తహసీల్దార్ సైదులు, ఎస్‌ఐ రవీందర్‌నాయక్ ఉన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కృషి

గరిడేపల్లి : మండలంలోని పోనుగోడు గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధులతో గ్రామంలో శనివారం బోర్లు వేయించినట్లు టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆశారమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల్లో బోర్లు వేసి నీటి నివారణకు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ

మఠంపల్లి : ప్రభుత్వం అనుమతులు లేకుండా మండలంలో నిర్వహించే ప్రైవేట్ పాఠశాలలపై కలెక్టర్ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ ఎం.జానకిరాములు, ఎంఈఓ పి.చత్రునాయక్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని మౌంట్‌ఫోర్డు పాఠశాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫిట్‌నెస్, ఫీజుల వసూళ్లు, మౌలిక సదుపాయాలు, పాఠశాల రికార్డులను పరిశీలించారు. వారి వెంట మండల నోడల్‌అధికారి వేణుగోపాల్, హెచ్‌ఎం బ్రదర్ వినోద్‌రెడ్డి, బ్రదర్ విక్కీ, బ్రదర్ ప్రసాద్, ఎంఆర్‌సీ ఎల్‌డీఏ బాలునాయక్ తదితరులు ఉన్నారు.

అశోక్‌గౌడ్ విజయానికి కృషిచేయాలి

గరిడేపల్లి : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలకూరి అశోక్‌గౌడ్ విజయానికి కృషిచేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండమీది నరసింహారావు కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఊసరవెల్లి తీన్మార్ మల్లన్న బహుజనులను మోసం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు, కోశాధికారి మేరిగ మట్టపల్లి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైభవంగా బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న గిరిజనులు

మఠంపల్లి : మండలంలోని క్రిష్టాతండాలో గిరిజనులు నూతనంగా నిర్మించిన ఆలయంలో ముత్యాలమ్మ దేవత విగ్రహాన్ని, అదేవిధంగా గ్రామ నడిబొడ్డున బొడ్రాయి ప్రతిష్ఠలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బొడ్రాయికి, ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భూక్యా లచ్చీరామ్, నాయకలు భూక్యా కృష్ణానాయక్, రాజునాయక్, సేవ్లానాయక్, బాలాజీ, బాలనాయక్, లచ్చీరామ్, అంజు, లింగయ్య, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సర్వారంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువత

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం 53మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నర్సరీ, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్ల పరిశీలన



నామవరంలో సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ యాదగిరి

మోతె : మండలంలోని తుమ్మలపల్లి, కొత్తగూడెం, నామవరం గ్రామాల్లోని నర్సరీలు, డంపింగ్‌యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లను శనివారం కోదాడ డీఎల్‌పీఓ యాదగిరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో హరితహారం మొక్కలు వందశాతం పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్‌యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లు వాడుకలో ఉండాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ హరిసింగ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఢిల్లీలో భజన ప్రదర్శన



భజనలో పాల్గొన్న అమరవరం బృందం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరం గ్రామానికి చెందిన రామభక్త బృందావన భజన మండలి సభ్యులు దేశ రాజధాని ఢిల్లీలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 20నుంచి 29వరకు బాలాజీ మందిర్‌లో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం భజన కార్యక్రమ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి అధ్యక్షుడు పిల్లుట్ల సైదులు మాట్లాడుతూ.. దేశ రాజధానిలో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు మా సభ్యులు భజన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు కర్నాటి శివారెడ్డి, గోవిందరెడ్డి, బృంద సభ్యులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మునగాల : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం మండల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఆర్ఐ రాధారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఫరీద్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతి, సౌకర్యాలను వారు పరిశీలించారు.

వాటర్‌ట్యాంక్ ప్రారంభం

మోతె : మండలంలోని సిరికొండ గ్రామ ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఎస్సీకాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.3లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ట్యాంక్‌ను పైపులైన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి, కుప్పరాజు సతీష్‌బాబు పాల్గొన్నారు.